క్లుప్తంగా

లింగ సమానత్వంపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లత

జగిత్యాల: లింగ సమానత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ లత అన్నారు. గురువారం ఓల్డ్ హైస్కూల్‌లో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. మహిళలు, పురుషులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించాలన్నారు. పాఠశాల, ఇళ్లలో బాలబాలికలను సమానంగా చూడాలని కోరారు. బాలిక విద్యను ప్రోత్సహించాలన్నారు. డీఈవో రాము, జగిత్యాల అర్బన్ ఎంఈవో చంద్రకళ, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు, జగదీశ్వర్, దేవేందర్‌రెడ్డి, ఆర్పీ శ్రీనివాస్, కృష్ణ, రాజ్‌కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు పరిశీలన



బీర్‌పూర్‌లో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి

సారంగాపూర్: విద్యావనరుల కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను డీఈవో రాము గురువారం పరిశీలించారు. ఎంఈవో బుగ్గారపు కిషోర్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, రిసోర్స్‌పర్సన్లున్నారు. బీర్‌పూర్ మండల కేంద్రంలో సామర్థ్య నిర్మాణంపై ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు, ఎస్జీటీ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను పరిశీలించి మాట్లాడారు. ఎంఈవో సిరుప నాగభూషణం, ఆర్పీలు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో

సారంగాపూర్: ఉపాధిహామీ పథకంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎంపీవో సలీం, ఈజీఎస్ ఏపీవో శ్రీలత పాల్గొన్నారు.

ప్రవేశాలకు ఎంపిక పోటీలు

జగిత్యాలటౌన్: 2025–26 విద్యాసంవత్సరానికి గాను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే స్పోర్ట్స్ అకాడమీల్లో అడ్మిషన్ల కోసం జూన్ 1 నుంచి 12 వరకు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి కోరుకంటి రవికుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాంతీయ క్రీడా హాస్టల్ హన్మకొండ, అథ్లెటిక్స్ అకాడమీ ఖమ్మం, సైక్లింగ్, రెజ్లింగ్ అకాడమీ సైక్లింగ్ వెల్‌డ్రోం ఓయూ, హాకీ అకాడమీ వనపర్తి, సరూర్‌నగర్, ఇండోర్ స్టేడియంలోని వాలీబాల్ అకాడమీ, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మహబూబ్‌నగర్‌లో ఖాళీలను భర్తీ చేయడానికి పోటీలు నిర్వహిస్తారన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మల్లాపూర్: విద్యుదాఘాతంతో మృతిచెందిన మిత్రుడు మాదం నాగరాజు కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. గొర్రెపల్లికి చెందిన నాగరాజు కుటుంబానికి 2006–07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.47వేల ఆర్థిక సాయం అందజేశారు. గొర్రెపల్లిలో ఇటీవల కరెంట్ స్తంభంపై తీగలను సరిచేస్తుండగా విద్యుదాఘాతానికి గురై నాగరాజు మృతిచెందడం బాధాకరమన్నారు.

ఎస్సైకి సన్మానం



ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఉత్తమ స్టేషన్‌గా ఎంపికైన సందర్భంగా ఎస్సై అనిల్‌కు డీజీపీ జితేందర్ ప్రశంసాపత్రం, అవార్డు అందజేశారు. గురువారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైని కాంగ్రెస్ నాయకులు సన్మానించి అభినందించారు. కోరుట్ల నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు కోడిమ్యాల దీపక్‌రాజ్, మెట్‌పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు కుత్బుదిన్ పాషా, యూత్ మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్, ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి సీమల రాజు పాల్గొన్నారు.

కరీంనగర్ తరలిన బీజేపీ నాయకులు

కథలాపూర్: కరీంనగర్‌లో గురువారం నిర్వహించిన హిందూ ఏక్తాయాత్రకు కథలాపూర్ మండలంలోని బీజేపీ నాయకులు తరలివెళ్లారు. వర్షం పడడంతో బస్సులు, కార్లలో వెళ్లారు. మల్యాల మారుతి తదితరులున్నారు.



జైనాలో తడిచిన ధాన్యం బస్తాలు



ఇబ్రహీంపట్నం: వర్షకొండలో..



నర్సింహులపల్లెలో తడిచిన ధాన్యం పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎడతెరిపి లేని వర్షం..
కల్లాలు దాటని ధాన్యం



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, తిరుపతిరెడ్డి

సారంగాపూర్/ఇబ్రహీంపట్నం/బుగ్గారం: రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. చాలా కేంద్రాల్లో తూకం వేసిన సంచుల్లోకి వర్షపు నీరు చేరింది. కందెనకుంట, నర్సింహులపల్లెలో ధాన్యం కొట్టుకుపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులు అంటున్నారు. తడిసిన ధాన్యాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ పరిశీలించారు. బీర్‌పూర్, నర్సింహులపల్లె, కందెనకుంట కేంద్రాల్లో ఇప్పటి వరకు కేవలం 40 శాతమే కొన్నారని పేర్కొన్నారు.

నీటమునిగిన ధాన్యం రాశులు

ఇబ్రహీంపట్నం మండలంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. గురువారం కురిసిన వర్షానికి ధాన్యం రాశుల్లోకి నీరు చేరింది. వర్షకొండ కేంద్రంలో తోకల శేఖర్ అనే రైతు తొమ్మిది ట్రాక్టర్ ట్రిప్పుల ధాన్యం 20 రోజుల క్రితం పోశాడు. ఈనెల 12నే తేమ శాతం వచ్చిందని నిర్వాహకులు చెప్పినా.. సంచులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షకొండలో సుమారు 1,500 ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. సుమారు 70 నుంచి 100 మంది రైతుల ధాన్యం కేంద్రంలోనే ఉంది. గోధూర్ కేంద్రంలో తిరుపతిరెడ్డి అనే రైతు ఆరు ట్రాక్టర్ ట్రిప్పుల ధాన్యం పోశాడు. ఈనెల 3నే తేమశాతం వచ్చింది. ఇప్పటివరకు కాంటా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తిమ్మాపూర్‌లో కొనుగోళ్లను వేగవంతం చేయకపోవడంతో బస్తాలు నీటిలో మునిగిపోయాయి. కోతకు వచ్చిన సజ్జ, కోసి ఆరబెట్టిన సజ్జలు మొలకెత్తాయి.

మందకొడిగా సాగుతున్న కొనుగోళ్లు

బుగ్గారంలోని పలు గ్రామాల్లో కొనుగోళ్లు మందగించాయి. నిర్వాహకులు, మిల్లర్ల మధ్య సమన్వయ లోపం ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని కేంద్రంలో ధాన్యాన్ని తూకం వేసి ధర్మపురిలోని ఓ రైస్‌మిల్‌కు పంపించారు. సంబంధిత మిల్లర్ ధాన్యాన్ని పరీక్షించగా తేమశాతం ఎక్కువ వచ్చింది. దీంతో ధాన్యాన్ని తీసుకోవడానికి నిరాకరించాడు. ఆగ్రహించిన రైతులు విషయాన్ని విప్ లక్ష్మణ్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన కేంద్రం నిర్వాహకుల వద్ద ఉన్న తేమ మిషన్‌ను తీసుకెళ్లి పరీక్షించగా ప్రమాణాల ప్రకారమే వచ్చింది. అయినా మిల్లర్ ససేమిరా అన్నాడు. ఇతర కేంద్రం నుంచి తేమయంత్రాన్ని తెప్పించి తేమశాతం పరీక్షించిన తర్వాతే మిల్లర్ ధాన్యం దిగుమతి చేసుకున్నాడు. ఇలా విప్ చెప్పినప్పటికీ మిల్లర్ వినలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు.

ధర్మపురి: నెల రోజుల నుంచి నత్తనడకన సాగుతున్న కొనుగోళ్లతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. ఈదురు గాలులు, అకాల వర్షాలతో చేతికందిన ధాన్యం నేలపాలౌతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజల నుంచి కురుస్తున్న వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడుస్తోంది. కొనుగోళ్లను వేగవంతం చేస్తే బాగుంటుందని కోరుతున్నారు. తుమ్మెనాల, రాయపట్నం, తిమ్మాపూర్, దమ్మన్నపేట, జైనా, నేరెల్ల తదితర గ్రామాల్లో కొనుగోళ్ల కోసం రైతులు నిరీక్షిస్తున్నారు.

కోతలు లేకుండా కొనుగోలు చేయాలి

సారంగాపూర్: తడిచిన వరి ధాన్యాన్ని ఎలాంటి కోతలు పెట్టకుండా కొనుగోలు చేయాలని వంచిత్ బహుజన్ అగాడి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ అన్నారు. గురువారం బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షాలకు తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు.

> **కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి**
>
> కేంద్రాలన్నింటిలో సత్వరమే కొనుగోళ్లు పూర్తి చేయాలి. హమాలీలను నియమించుకుని వేగవంతం చేయాలి. రైతులు అధైర్యపడవద్దు. తడిసిన ధాన్యం కూడా కొంటాం. మిల్లర్లు ఎవరైనా ఇబ్బంది పెడితే నేరుగా తనకు కాల్ చేయాలి.
>
> – లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్



పెగడపల్లి: ఏడుమోటలపల్లితాండాలో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఎనిమిదేళ్ల క్రితం పనులు ప్రారంభించి అర్ధాంతరంగా వదిలేశారు. కేంద్రానికి సొంత భవనం లేక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఓ గదిలో నిర్వహిస్తున్నారు. సరిపడా వసతుల్లేక చిన్నారులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శంషేర్ అలీ, పీఆర్ ఏఈఈ, పెగడపల్లి, సెల్ నం.: 9849365471

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

మాజీ మంత్రి చొరవతో ధాన్యం తరలింపు



సెల్‌ఫోన్‌లో అధికారులతో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

జగిత్యాలరూరల్: హబ్సీపూర్ గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం తరలించేందుకు సమస్య నెలకొంది. ఇటీవల గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్డు ఎత్తు కావడంతో ధాన్యం తరలించేందుకు వచ్చిన లారీలకు విద్యుత్ తీగలు తగలడంతో ధాన్యం తరలింపు నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కొనుగోలు కేంద్రానికి వెళ్లి విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి విద్యుత్ తీగలు ఎత్తు పెంచి లారీల రాకపోకలు కొనసాగేలా చూడాలని ఆదేశించడంతో.. విద్యుత్ తీగలు సరి చేశారు. లారీల రాకపోకలు కొనసాగడంతో రైతులు జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



అంతర్గాం ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



చిన్నగట్టు ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులు

హనుమాన్ జయంతి

జగిత్యాలరూరల్: పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామగ్రామాన గురువారం హనుమాన్ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ స్వాములు, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

జగిత్యాలరూరల్: అంతర్గాం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు.

పెగడపల్లి: బతికపల్లిలోని కొచ్చెరువు గుట్ట భక్తాంజనేయస్వామి, నామాపూర్, నంచర్ల, అయితిపల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాల్లో పూజలు చేశారు.

పంచముఖ ఆంజనేయస్వామి జాతర

కథలాపూర్: సిరికొండ గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ఉదయం భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. స్వామివారి దర్శనానికి భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బతికపల్లి కొచ్చెరువు గుట్ట భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలు



కథలాపూర్: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నిజామాబాద్ ఎమ్మెల్యే పూజలు



ధర్మపురి: నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త దంపతులు గురువారం శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు శేషవస్త్రం, ప్రసాదాలు అందించారు.

శివపార్వతుల కల్యాణం



పాల్గొన్న భక్తులు

జగిత్యాలరూరల్(రాయికల్): రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో పెద్ద చెరువు కట్టపై ఉన్న గంగమ్మ తల్లి దేవాలయంలో గురువారం గంగదేవి సహిత శివపార్వతుల కల్యాణం పండితుడు చెరుకు మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కామిని రాజేశం, మానసపాట రమేశ్, మల్లయ్య, చంద్రప్రకాశ్, నర్సారెడ్డి, రమేశ్‌కుమార్, రాజం, చిన్నరాజం, గంగనర్సయ్య, నడిపి నర్సయ్య, హరీశ్, ప్రభాస్, అరవింద్, రాజు, అజయ్, విజయ్ పాల్గొన్నారు.

మడేలేశ్వరస్వామి బోనాలు



కథలాపూర్: బొమ్మెన గ్రామంలో గురువారం సాయంత్రం మడేలేశ్వరస్వామి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా వంటకాలు చేసి బోనాలు తయారు చేశారు. బోనాలతో గ్రామం నుంచి దేవాలయం వరకు ఊరేగింపు చేశారు. స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

నాణ్యమైన విత్తనాలతోనే పంటల్లో దిగుబడులు



పంటలో సమస్యలపై వివరిస్తున్న శాస్త్రవేత్తలు

జగిత్యాలఅగ్రికల్చర్: నాణ్యమైన విత్తనాలతోనే పంటల్లో దిగుబడులు సాధ్యమని పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ పి.గోన్యానాయక్, వై.స్వాతి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లి గ్రామంలో గురువారం రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాలకు అనువైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఏఈవో రవళి, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి



పొరండ్లలో ధాన్యం పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

జగిత్యాలరూరల్: కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. పొరండ్ల గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలను గురువారం పరిశీలించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామన్నారు. ఆర్ఐ సమియోద్దీన్, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, మనోహర్, రాయలింగు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాలక్రైం: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ వేణుగోపాల్ సూచించారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.. వానలు, పిడుగులు పడుతున్న సమయంలో బయటకు వెళ్లొద్దని, బయట ఉన్న సమయాల్లో సమీపంలోని భవనం, సురక్షితమైన ప్రదేశంలో ఆశ్రయం పొందాలన్నారు. ఇంట్లోని ఎలక్ట్రానిక్ పరికరాలను ప్లగ్ నుంచి తొలగించాలని, విద్యుదాఘాతం నివారించడంలో సహాయపడుతుందని అన్నారు. కంచెలు, దుస్తులు వేసే తీగలు వంటి లోహ వస్తువులను తాకొద్దని సూచించారు.

అందుబాటులో విత్తనాలు

వెల్గటూర్: మండల కేంద్రంలోని సహకార సంఘంలో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి సాయికిరణ్ తెలిపారు. 30 కిలోల జీలుగ విత్తనాల సంచి 50 శాతం రాయితీపై అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు పట్టాపాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, మొబైల్ నంబర్ వివరాలతో వెల్గటూర్ రైతు వేదిక వద్ద ఏఈవోతో పర్మిట్ పొంది సహకార సంఘంలో సంప్రదించాలని సూచించారు.

ట్రాక్టర్‌పై వానరం



మేడిపల్లి: రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు జనాలే కాకుండా మూగ జీవాలు అవస్థలు పడుతున్నాయి. గురువారం కురిసిన వర్షానికి ఒంటరైన వానరం ట్రాక్టర్ ఎక్కి డ్రైవర్ సీట్లో కూర్చుండి స్టీరింగ్ తిప్పుతూ సందడి చేసింది. ఈ సన్నివేశం చూపరులను ఆకట్టుకుంది. సుమారు 10 నిమిషాలపాటు తిష్ట వేసింది. వర్షం తగ్గుముఖం పట్టడంతో వెళ్లిపోయింది.

ఈ-పాస్ ద్వారా ఎరువులు విక్రయించాలి



మల్లాపూర్‌లో ఎరువుల వివరాలు పరిశీలిస్తున్న ఏడీఏ రమేశ్

మల్లాపూర్: ఈ–పాస్ యంత్రాల ద్వారానే రైతులకు ఎరువులను విక్రయించాలని కోరుట్ల ఏడీఏ దండ రమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు మొగిలిపేట, సాతారం, ముత్యంపేట గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్యతో కలిసి ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్, ఈ–పాస్ మిషన్‌ను పరిశీలించారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించొద్దని, అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పట్టణానికి చెందిన 35 మందికి అందించారు.

కోరుట్ల రూరల్: మండలంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చెక్కులు అందించారు. 19 మందికి అందజేశారు. సీనియర్ నాయకుడు చీటి వెంకట్రావు, నాయకులు రాజేశ్, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, బండి భూమయ్య, సందయ్య, బొమ్మ రాజేశం, రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం ఎమ్మెల్యే సంజయ్ 23 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నాయకులు జాజాల జగన్‌రావు, నేమూరి సత్యనారాయణ, జేడి సుమన్, తుక్కరం, పుప్పాల నర్సయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్వ్యూలు



ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ చేస్తున్న అధికారులు

సారంగాపూర్: రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్లకు దరఖాస్తు చేసుకున్న మండల దరఖాస్తుదారులకు ఈనెల 23, 24, 26, 27ల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చౌడారపు గంగాధర్ పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూల్లో 23న ఎస్టీ కార్పొరేషన్, ఈబీసీ, మైనార్టీ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలుంటాయని, 24న ఎస్సీ కార్పొరేషన్ కింద దరఖాస్తుదారులకు, 26, 27ల్లో బీసీ కార్పొరేషన్ కింద దరఖాస్తు చేసుకున్న యువతకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇబ్రహీంపట్నం: రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు బ్యాంకు అధికారులు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 81 మంది, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 53 మంది, ఈబీసీ ద్వారా 20 మంది, క్రిష్టియన్ మైనార్టీ ద్వారా ముగ్గురు రుణాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఇంటర్వ్యూ నిర్వహించి పత్రాలు పరిశీలించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ సాయిదర్శన్, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ, ఎస్బీఐ మేనేజర్ కిరణ్‌కుమార్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్‌కుమార్, తెలంగాణ బ్యాంకు మేనేజర్ గోపికృష్ణ, ఎస్టీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ రత్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కథలాపూర్: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన దరఖాస్తుదారులకు నిర్వహించగా.. 245 మంది హాజరైనట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తివేత

పెగడపల్లి: పెగడపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గురువారం వరకు 1.20లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించినట్లు సంఘం సీఈవో గోపాల్‌రెడ్డి తెలిపారు. పెగడపల్లి, మద్దులపల్లి, ఆరవెల్లి, లింగాపూర్, శాలపల్లి, వెంగళాయిపేట కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేసి వీటిని ఎత్తేసినట్లు చెప్పారు.

ఎమ్మెల్యే చొరవతోనే అభివృద్ధి పనులు



మల్లాపూర్‌లో సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాయకులు

మల్లాపూర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో మంజూరు చేయించిన నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని పట్టణ అధ్యక్షుడు అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దుర్గమ్మకాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. జీవన్‌రెడ్డి, కోడూరు భిక్షపతి, పెద్దిరెడ్డి లక్ష్మణ్, నల్ల రాజేశ్వర్, డబ్బా రమేశ్‌రెడ్డి, బదినపెల్లి ప్రేమ్, దళిత రాజు, బిట్టు తదితరులు పాల్గొన్నారు.